క్లుప్తంగా

19న సర్వసభ్య సమావేశం

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 19న ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దండ జితేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రగతి నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరుకావాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఈ సమావేశంలో ఎలాంటి తీర్మానాలు చేయడానికి అవకాశం ఉండదని ఆయన పేర్కొన్నారు.

బీసీలకు టికెట్ కేటాయింపులో కాంగ్రెస్ మోసం

మిర్యాలగూడ టౌన్ : అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో బీఆర్‌ఎస్ పార్టీ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ కూడా మోసం చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్‌లో ప్రకటించిన డిక్లరేషన్ అమలు ఏమైందని ప్రశ్నించారు. ఐదు జిల్లాల పేరుతో ఒక్కరికి కూడా టికెట్లు ఇవ్వకపోవడం దురదృష్టకరంగా ఉందన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సాయిరాం, నాగరాజు, సునిల్, రాంబాబు యాదవ్ తదితరులున్నారు.

బీజేపీలో చేరిక

కొండమల్లేపల్లి : మండలంలోని కొర్రోనితండాకు చెందిన 40మంది వేర్వేరు పార్టీల నుంచి ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర వశ్యానాయక్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ సమక్షంలో సోమవారం బీజేపీలో చరారు. ఈ సందర్భంగా లాలునాయక్, కర్నాటి సురేశ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, నర్సింహా, ఏటి.కృష్ణ, శివగౌడ్, అంజయ్య, పాక నగేశ్, జంగిటి మల్లేశ్ పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ అర్బన్ : డీవైఎఫ్ఐ మిర్యాలగూడ పట్టణ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎండీ వదూద్, పల్లభిక్షంతో మరో 19మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువకులను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందని, అమలు కాని హామీలతో వచ్చే ఎన్నికల్లో గెలిచి మళ్లీ మోసం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సువర్ణ

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జ్‌గా మండలంలోని తెప్పలమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చామల సువర్ణ నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవిలు సోమవారం మండల కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా పెద్దవూర మండల కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలిగా పి. పావని, మండలంలోని తెప్పలమడుగు గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా సైదమ్మ, ప్రధాన కార్యదర్శిగా పి.వెంకమ్మ, ఉపాధ్యక్షురాలిగా జి.కృష్ణవేణి, జాయింట్ సెక్రటరీగా టి.సంధ్యలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు.

మండల అధ్యక్షుడిగా మంగ్యానాయక్

కొండమల్లేపల్లి : మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ ముఢావత్ మంగ్యానాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొని రాజారమేశ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సోమవారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, ఎంపీపీ రేఖశ్రీధర్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన దేవరకొండ మాజీఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో పాటు ముఖ్య నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

మిర్యాలగూడ టౌన్ : రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ పాల్ బస్ డ్రైవర్లకు సూచించారు. సోమవారం ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ ఆధ్వర్యంలో సేఫ్టీ డ్రైవింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ ఎండీ ఆదేశాల మేరకు డ్రైవర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో ప్రమాదాలు చాలా వరకు తగ్గినట్లు తెలిపారు. అనంరత ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ రోజూ బస్సులను పరిశీలిస్తునాని తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ ఎవరూ సెల్‌ఫోన్లు మాట్లడొద్దని సూచించారు. ఎలాంటి ప్రమాదాల చేయని మౌలానను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సంధ్యారాణి తదితరులున్నారు. అనంతరం డిపోలో గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దసరా దీపావళి, సంక్రాంతి పండుగలు సందర్భంగా ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులున్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు



ఆమనగల్లులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ టౌన్: అవంతిపురంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

వేములపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధి చూసి కారు గుర్తుపై ఓటెయ్యాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీపార్వతీ జడలరామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ స్వరాష్ట్రంలో ఏర్పడిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. బీఆర్‌ఎస్ పథకాలు, మేనిఫెస్టోతో ప్రజలు మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టడం ఖాయమన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలం నుంచి మిర్యాలగూడ నియోజకవర్గం గతంలో కంటే ఎన్నో రెట్లు అభివృద్ధి చెందిందన్నారు. గ్రామాల్లో ప్రతి వీదిలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, వైకుంఠధామాలు, పల్లెప్రకృతివనాలు వంటి అనేక మౌలిక వసతులు కల్పించి ప్రజల ఇబ్బందులను తీర్చడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు కల్లబొల్లి మాయమాటలతో మోసం చేసేందుకు అనేక హామీలను గుప్పిస్తారని వాటన్నింటిని నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పధర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పేరాల కృపాకర్‌రావు, సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, చెరుకుపల్లి కృష్ణవేణి, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, సాయిని సైదులు, అంకెపాక రాజు, ఎంపీటీసీ మేక లలిత, శ్రీరాంరెడ్డి, లక్ష్మీనారాయణ, రవి, ఇరుగు వెంకటయ్య, గురువారావు, దేవరాజు, వీరేందర్, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అవంతిపురంలో ఎమ్మెల్యే పూజలు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురంలోని శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీసరస్వతిదేవి అమ్మవార్లను సోమవారం స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు తన సతీమణి జయ, కుమారులు చైతన్య, సిద్ధార్థలతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం అమ్మవార్లకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ శరత్‌బాబు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, రాంమ్మూర్తి, రామకోటేశ్వర్‌రావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే నంబర్ వన్ తెలంగాణ

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ : గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో నే తెలంగాణ అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలిచిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం జాల్‌తండాకు చెందిన రమావత్ లక్ష్మిపతితో పాటు ఆయా గ్రామాలకు చెందిన 500మంది ఎమ్మెల్యే సమక్షంలో పట్టణంలోని సాయి శివ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బీల్యానాయక్, ఎంపీపీ మాధవరం సునీతా జనార్దన్‌రావు, జెడ్పీటీసీ కేతావత్ బీలునాయక్, మాధవరం శ్రీనివాసరావు, నాగార్జున్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, టీవీఎన్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు

చింతపల్లి : మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ముత్యాలమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ, యజ్ఞం కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కేతావత్ బీల్యానాయక్, జెడ్పీటీసీ ప్రవీణ వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కిష్టారెడ్డి, నట్వ గిరిధర్, వింజమూరు రవి తదితరులు పాల్గొన్నారు.

బూరుగు మల్లయ్య మృతి బాధాకరం

చింతపల్లి మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు బూరుగు ధనమ్మ భర్త బూరుగు మల్లయ్య మరణం బీఆర్‌ఎస్‌కు తీరని లోటని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆరు రోజుల క్రితం మల్లయ్య అమెరికాలో మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలను సోమవారం స్వగ్రామం నెల్వలపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఎర్ర జగన్ సతీమణి పరిమళ గుండెపోటుతో మృతి చెందడంతో ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీల్యానాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, నట్వ గిరిధర్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

● ఆర్డీఓ శ్రీరాములు



దేవరకొండ : మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీరాములు

దేవరకొండ : అధికారులు ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని దేవరకండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. సోమవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సెక్టోరియల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన 308 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ గిరిబాబు, ఎంపీడీఓ శర్మ, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో బెల్టు దుకాణదారులు ఎన్నికల కోడ్ మేరకు వ్యవహరించాలని కొండమల్లేపల్లి సీఐ రాఘవేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో బెల్టు షాపు నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 26 గ్రామపంచాయతీల్లోని బెల్టు షాపుల నిర్వాహకులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్టరీత్య చర్యలు ఉంటాయని, రూ.2లక్షల వరకు జరిమానా ఉంటుందన్నారు. అనంతరం 136మంది బెల్ట్ షాప్ నిర్వాహకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ వీరబాబు, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐ ఆంజనేయులుగౌడ్, పోలీసు సిబ్బంది వెంకటేశ్వర్లు, జగన్‌నాయక్, ప్రవీణ్‌కుమార్, వెంకటకృష్ణ, భాస్కర్, బాలాజి, శేఖర్ వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

నాగార్జునసాగర్ : పెద్దవూర మండలంలోని చలకుర్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన 20కుటుంబాలు పార్టీని వీడి సోమవారం జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి జెడ్పీటీసీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవినాయక్, రాష్ట్ర నాయకులు సాధం సంపత్‌కుమార్, వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, కర్నాటి వెంకట్‌రెడ్డి, (ముని), బోయనరేందర్‌రెడ్డి, కొట్టె బాలయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

● మాజీ మంత్రి జానారెడ్డి



పెద్దవూర : కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జానారెడ్డి, జైవీర్‌రెడ్డి



నిడమనూరు : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జైవీర్‌రెడ్డి

పెద్దవూర : రాష్ట్రంలో కొనసాగుతున్న కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని అడిగే అర్హత, హక్కు సీఎం కేసీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్ల పాలనలో రూ.75వేల కోట్లు అప్పులు చేస్తే, బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో రూ.5.60 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. మద్యం అమ్మకాల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, తన కుమారుడు కుందూరు జైవీర్‌రెడ్డిని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, మల్గిరెడ్డి లింగారెడ్డి, యాదగిరిగౌడ్, వినయ్‌రెడ్డి, మాధవి, సువర్ణ, ముత్యాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, హన్మంతరెడ్డి, బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బైకాని లక్ష్మయ్య, మోహన్ పాల్గొన్నారు. జ

జానారెడ్డి హయాంలోనే 'సాగర్' అభివృద్ధి

నియోజవకర్గంలో అభివృద్ధి అంతా మాజీ మంత్రి జానారెడ్డి హయాంలోనే జరిగిందని నాగార్జున సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. నియోజకవర్గంలో ఏఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, నాయకులు వినయ్‌రెడ్డి, యాదగిరిగౌడ్, సువర్ణ, నాగరాజు, వెంకన్న, ముత్యాల్‌రెడ్డి, మురళీయాదవ్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, అంజి, హన్మంతరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మండలంలోని చింతపల్లి, బసిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, నరాల కొండయ్య, పెద్దవూర, బసిరెడ్డిపల్లి, లింగంపల్లి ఉప సర్పంచ్‌లు మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, తుడుం అంజయ్య, హాలియమ్మ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కొట్టె రమేష్‌లతో పాటు 25 గ్రామాల వార్డు సభ్యులు, పలు గ్రామాల నుంచి వేయి మందికి పైగా బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి జానారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

త్రిపురారం : మండలంలోని అంజన పల్లి గ్రామానికి చెందిన బీజేపీ క్యాకర్తలు కాంగ్రెస్ మండల నాయకుడు నర్సింగ్ యాదగిరి ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి జైవీర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ బూత్ అధ్యక్షుడు బూర కృష్ణ, బుర్రి శ్రీను, కోమటిగూడెం గ్రామానికి చెందిన ప్రధాన కార్యదర్శి అనుముల శివలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తథ్యం

నిడమనూరు : పార్టీలో చేరుతున్న వారిని చూస్తుంటే కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తథ్యమనిపిస్తుందని సాగర నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముప్పారంకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆలంపల్లి క్రిష్ణ, రైతు సమన్వయ సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం సత్యనారాయణ, ప్రజాకవి, గాయకుడు కంచి శ్రీనివాస్‌లతో పాటు రెండో వార్డు మెంబర్ చేగొండి శంకర్ మరికొంత మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగశాయిరెడ్డి, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, వల్లభ్ రెడ్డి, అంకతి సత్యం, ఆలంపల్లి మైసయ్య పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు సీజ్



బాటిళ్లను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

కొండమల్లేపల్లి : ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఓ మహిళ అలాగే చెన్నారం గేటు వద్ద ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.12వేల విలువైన మద్యాన్ని సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ ఆంజనేయులుగౌడ్, పోలీసు సిబ్బంది జగన్‌నాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ అభ్యర్థికే టికెట్ కేటాయించాలి

● మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడలో కాంగ్రెస్ అభ్యర్థికే టికెట్ కేటాయించాలని, పొత్తులో భాగంగా వేరే పార్టీలకు టికెట్ కేటాయించొద్దని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం హౌసింగ్‌బోర్డులోని బీఎల్ఆర్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో వామపక్షాలకు అవగాహన ఉన్నందున అదిష్టానం ప్రకటించకముందే కొంత మంది మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్‌కు సీపీఎం వచ్చిందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని, ఎవరరూ ప్రచారాన్ని నమొద్దన్నారు. ప్రజల కాళ్లు మొక్కైనా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామన్నారు. ఈనెల 17న ఉదయం 6గంటలకు దామరచర్ల మండలం రాళ్లవాగుతండలోని దేవరకొండ దివంగత ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ స్థూపం వద్ద నివాళులర్పించి నుంచి మిర్యాలగూడ రాజీవ్ చౌక్ వరకు 'సేవ్ కాంగ్రెస్–సేవ్ మిర్యాలగూడ కాంగ్రెస్' అనే నినాదంతో 5వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి టికెట్ ఇవ్వకుంటే అప్పుడు తన ఆలోచనను తెలియజేస్తానంటూ దాటవేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పందిరి అనిత, కొమ్మన నాగలక్ష్మి, , పట్టణ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, రుణాల్‌రెడ్డి, జానీ, రామకృష్ణ, సర్పంచులు తక్కెళ్లపల్లి శ్రీనివాస్, అంజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయిలతో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రామయ్య

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని ఆ పార్టీ నాయకులు కనగాల వెంకట్రామయ్య, సాధినేని శ్రీనివాస్‌రావు, ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని బృందావన గార్డెన్‌లో నిర్వహించిన పార్టీ ప్రజా సంఘాల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీని బూత్ కమిటీ నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వారసత్వ పార్టీలు అయిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు రానున్న ఎన్నికల్లో చమరగీతం పాడాలన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, సత్యప్రసాద్, అశోక్‌రెడ్డి, సీతారాంరెడ్డి, సరిత, జానకిరాంరెడ్డి, సాంబమూర్తి, కొండల్, నర్సింహ్మా, పులి విద్యాసాగర్, భరత్, వెంకన్న, నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి, నవీన్, సాగర్, అశోక్, రవి, శ్రీను, మహేశ్, బిష్మారెడ్డి, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

హస్తం గూటికి 'మలిగిరెడ్డి'

● బీఆర్‌ఎస్‌ను వీడిన మలిగిరెడ్డి లింగారెడ్డి
● మాజీ మంత్రి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



లింగారెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం క్రియాశీలకంగా పని చేసిన ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి.. కారు దిగి హస్తం గూటికి చేరారు. ఈ మేరకు సోమవారం హాలియా పట్టణంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో మలిగిరెడ్డి లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేసిన మలిగిరెడ్డి లింగారెడ్డి తిరిగి సొంత ఇంటికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మలిగిరెడ్డి లింగారెడ్డి కాంగ్రెస్‌లోకి రావడం బలం చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణ గౌడ్, వెంకట్‌రెడ్డి, రాజారమేష్ యాదవ్, శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పాండు నాయక్, శ్రీనివాస్, సైదులు, ఏసురాజు ఉన్నారు.

ఒక గూటి పక్షులే కానీ..

మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డిలిద్దరూ మొదట్లో ఒకేగూటి పక్షులు. కాంగ్రెస్ పార్టీలో మలిగిరెడ్డి లింగారెడ్డి ఉన్నప్పుడు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రతీ ఎన్నికల్లో ఆయన విజయానికి కృషిచేశారు. సుమారు 30 ఏళ్ల రాజకీయ కాలంలో మలిగిరెడ్డి లింగారెడ్డి మొదట కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక 2014లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుత ఎమ్మెల్యేతో నెలకొన్న విబేధాల కారణంగా బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు.

క్రీడల్లోనూ గురుకుల విద్యార్థులు భేష్



డిండి గురుకుల టీంకు ట్రోఫీ అందజేస్తున్న అడిషనల్ సెక్రటరీ హన్మంతునాయక్



వ్యక్తిగత చాంపియన్ ట్రోఫీని స్వీకరిస్తున్న భానుప్రియ

డిండి: గురుకులాల్లో చదివే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ మెరుగ్గా రాణిస్తున్నారని గురుకుల పాఠశాలల అడిషనల్ సెక్రటరీ హన్మంతునాయక్ అన్నారు. డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి హన్మంతునాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌సీఓ అరుణకుమారి, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్. పద్మ, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, జోనల్ స్పోర్ట్స్ ఇన్‌చార్జి జ్యోతిర్మయిదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోతి, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

– అండర్–14 అథ్లెటిక్స్‌లో వ్యక్తిగత చాంపియన్‌గా లక్ష్మీప్రసన్న(జీవి గూడెం గురుకుల పాఠశాల), ఓవరాల్ చాంపియన్‌గా నడిగూడెం గురుకుల పాఠశాల టీం, అథ్లెటిక్స్ అండ్ గేమ్స్ విభాగాల్లో ఓవరాల్ చాంపియన్‌గా జీవి గూడెం గురుకుల పాఠశాల టీం నిలిచింది.

– అండర్–17 అథ్లెటిక్స్‌లో వ్యక్తిగత చాంపియన్‌గా నక్షత్ర(డిండి గురుకుల పాఠశాల), ఓవరాల్ చాంపియన్‌గా డిండి గురుకుల పాఠశాల టీం నిలిచింది.

– అండర్–19 అథ్లెటిక్స్‌లో అండ్ గేమ్స్ విభాగాల్లో వ్యక్తిగత చాంపియన్‌గా భానుప్రియ(డిండి గురుకుల పాఠశాల), ఓవరాల్ చాంపియన్‌గా డిండి గురుకుల పాఠశాల టీం నిలించింది.

కాంగ్రెస్‌లో చేరిక

పెద్దఅడిశర్లపల్లి : నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. సోమవారం గుడిపల్లి మండలంలోని కోదండాపురం గ్రామానికి చెందిన సుమారు 36 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణీఏవిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కోదండాపురం దేవాలయ కమిటీ సభ్యులు ,గ్రామ పంచాయతీ కోఆప్షన్ ఒంటిద్దు అంజిరెడ్డి, గ్రామ పంచాయతీ కోఆప్షన్ మైనం లక్ష్మయ్య, వార్డు సభ్యుడు పోసిరెడ్డి సరితాసైదిరెడ్డి, తిప్పని రాంరెడ్డి, సంతోష్‌రెడ్డి, పోసిరెడ్డి వెంకట్‌రెడ్డి, గజ్జల వెంకట్‌రెడ్డి, గజ్జెల గోవర్దన్‌రెడ్డి, కంబాలపల్లి సైదులు, ఇంద్రకంటి బుచ్చయ్య, అంజయ్య, కొండల్, రేకులారపు హన్మంతు, సత్యనారాయణ, కొండల్‌లున్నారు.

గాయత్రీ దేవీగా అమ్మవారి దర్శనం

హాలియా : దేవీశరన్నరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా అమ్మవారు సోమవారం గాయత్రీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. హాలియా పట్టణంలోని నవ గణపతి యూత్ ఆధ్వర్యంలో బొడ్రాయి బజార్‌లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకం, అష్టోత్తరనామ, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చంద్రమౌళి, వెంకట్, హరిబాబు, అయ్యప్పరెడ్డి, నరసింహ, వెంకట్, పాల్గొన్నారు.

రూ.1.47లక్షలు పట్టివేత

చింతపల్లి : చింతపల్లి మండలంలో సోమవారం పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మండలంలోని సాయిబాబా దేవాలయం, నసర్లపల్లి, గొడుకొండ్ల రిజర్వాయర్ల వద్ద ఎస్ఐ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో వింజమూరు వద్ద ఓ వ్యక్తి నుంచి రూ.1.47లక్షలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తనిఖీలోల ఏఎస్ఐ చంద్రారెడ్డి, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్టు షాపులపై దాడులు

మండలంలోని బెల్టు షాపులపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. వింజమూరు గ్రామంలో మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో రెండు బెల్టు షాపులపై దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బెల్టు షాపు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని ఏ గ్రామంలోనైన బెల్టు షాపు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.